# రైతులకు ధాన్యం కొనుగోల్లో తప్పని తిప్పలు



**యాచారం నవంబరు20,ప్రభాతవార్త :**
అర్గలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక రైతులు దళారీల చేతుల్లో మోసపోతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా రైతులకు తప్పని తిప్పలు,కాలం మారుతున్న కొద్దీ రైతు పంటలు పండించడంలో పాడిపశువులు ఉపయోగం తగ్గి ఇంధనం ద్వారా ట్రాక్టర్లతో సాగు చేయడం వ్యవసాయం ఖరీదు అయిపోయింది.ట్రా క్టర్ ఖర్చు ,వరి నాటుడు,వరి సాగు చేయడం చాలా ఇబ్బందిగా మారిపోయింది.అందరూ ఒకేసారి వరిని నాట్లు చేయడంతో కూలీల సమస్య కూడా ఉంది.వీటన్నిటికీ తోడు వర్షం ఎప్పుడు వచ్చినా ఎప్పుడో చేతికి వచ్చిన పంట కరాభూ ఆవుతుందని రైతులు దిగాలు పడుతుంటారు.ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రం వారిని ఇబ్బందుల గురి చేస్తే రైతులకు ధాన్యం కొనుగోలు చేసే వారు ఇబ్బందులు పెడుతున్నారు.ఒక దానికి ఒకటి ఇబ్బంది రైతులకు తప్పడం లేదు.వరి కోయడం ఒక ఎత్తు దాన్యాన్ని సేకరించడం వాటిని సంచుల్లో పోయడం కొనుగోలు కేంద్రంలో కూడా అమాలి ధర క్వింటాలు 50రూపాయలు చొప్పున ఉండడంతో తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు వాపోతున్నారు.ఏ కోణంలో చూసిన రైతుకు మిగిలేది ఏమి లేకుండా పోయింది.ఎకరాకు 30వేల ఖర్చు చేయగా 40వేలు లాభం వస్తుంటే పదివేలతో ఏమి ఉపయోగం లేకుండా పోతుందని రైతులు తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎటు చూసినా దళారులే లాభం పొందుతున్నారని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి సామాన్య రైతులకు లాభం చేకూరడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రత్యేక ఆలోచన చేసి ఖర్చులను అంచనా వేయాలను దాన్ని కేంద్రాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టి రైతులకు సంక్షేమం కోసం కృషి చేయాలని కోరుతూన్నరు.దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను ధాన్యం తేమాపై ఎంత అంతా చెబుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.ఇవన్నీ బాధలు తట్టుకోలేక రైతులు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి తక్కువ ధరలకే ధాన్యాలను విక్రయిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసి రైతు సంక్షేమం కోసం చొరవ చూపాలని కోరుతున్నారు.

## ప్రజలు సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 20(ప్రభాతవార్త) :** శాసన సభ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి విజిల్‌ను యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు సి విజిల్ ద్వారా 372 ఫిర్యాదులు అందాయని, వాటిలో 368 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురిచేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎలక్షన్ కమీషన్ ప్రజల చేతిలో సి విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మోబైల్ ఉన్న ఎవరైనా సరే సి విజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆప్ చేసుకొని పోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్‌చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని వెల్లడించారు. ఎన్నిలకు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందే కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సి విజిల్ యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆప్ ఇండియా వారు దివ్యాంగుల కొరకై సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేయడం జరిగిందన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలి

### -జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది, హైదారాబాద్ నవంబర్ 20(ప్రభాతవార్త) :**
శాసన సభ ఎన్నికలు 2023కు సంబంధించి ఫిర్యాదులకై కంట్రోల్ నెం 040 23238545కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి ఆన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అదికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న శాసన సభ ఎన్నికలను సంబంధించిప ఫిర్యాదుల కొరకై జిల్లా సమీకృత జిల్లా కార్యాయాల సముదాయం, కొంగర కలాన్ నందు ఏర్పాటు చేచిన కంట్రోల్ రూమ్ నెంబర్ 040 23238545కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది ఆందుబాటులో ఉంటారని, రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసి పిర్యాదులను రికార్డు చేస్తూ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఆమె తెలిపారు.

# ఎన్నికల నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- ఓటర్లను ప్రలోభ పెడితే
సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు
- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- జిల్లాలో 1133 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



ఆర్‌ఓ కార్యాయంలో పరిశీలిస్తున్న కలెక్టర్

**తాండూరు, నవంబరు 20, ప్రభాతవార్త :**
అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం తాండూరు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడైనా రాజకీయ పార్టీల నేతలు ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా మద్యం, డబ్బులు, ఇతరత్రా పంపిణీ చేస్తే సి-విజిల్ ద్వార ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సి-విజిల్ ద్వార ఫిర్యాదు వచ్చిన తర్వాత కేవలం 100 నిమిషాల్లో ఆ ఫిర్యాదు పరిష్కరిస్తామని అన్నారు. సి-విజిల్‌కు సంబంధించి పోస్టర్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్లకు ప్రలోభాలకు గురి చేస్తే ఎలా పిర్యాదు చేయాలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని తెలిపారు. ఎన్నికల నిర్వాహణకు పూర్తి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1133 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తాండూరు, పరిగి, వికారాబాద్ కోడంగల్ నాలుగు నియోజకవర్గాలలో సుమారు 9లక్షల 60వేలకు పైగా ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిదంగా వృద్దులు, వికలాంగులు ఇంటి నుండి ఓటు వేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇందుకు సబంధించి జిల్లాలో 151 దరఖాస్తులు అందాయని, పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి సంబందించి సుమారు 7వేల వరకు దరఖాస్తులు అందాయని అన్నారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాలు వచ్చాయని తెలిపారు. అదేవిదంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ సిబ్బంది, ఓటర్ల జాబితా, ఓటింగ్ మెటిరియల్ సిద్దం చేయడం జరిగిందని వివరించారు. ఇప్పటికే ఓటర్లకు 50శాతం పోలింగ్ చిట్టీలు పంపిణీ చేయడం జరిగిందని, మరో మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ఓటర్లకు పోలింగ్ చిట్టీలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిదంగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు అందరు ఇప్పటి వరకు సహాకరిస్తున్నారని తెలిపారు. అభ్యర్థుల వ్యయానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రత్యేక బృందాలు పరిశీలన చేస్తున్నారని అన్నారు. ఎవరైనా లెక్కలు చూపించకుండా ఖర్చులు చేస్తే ఎన్నికల తరువాత వారిపై అనర్హత వేటు తప్పదన్నారు. ఈ నెల 28 సాయంత్రం 5గంటల వరకు ప్రచారం ముగించాలని సూచిచారు. ప్రచారం ముగిసిన తరువాత 48గంటలు అభ్యర్థుల ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారిం చడం జరుగుతుందని తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకొనేందుకు అందరు సహాకరించాలని కలెక్టర్ అన్నారు. అంతకుముందు తాండూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపట్టిన పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు రత్నాకర్ కాలు, తాండూరు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి అనిల్‌కుమార్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూలమలుపులు...మృత్యువుకు పిలుపులు

### -హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు -సూచికలు,వేగ నిరోధకాలు కరువు



జాతీయ రహదారిపై సూచిక బోర్డు లేని మూలమలుపు



మూలమలుపు దగ్గర బోల్తా పడి పల్టీలు కొట్టిన కారు (పాతచిత్రం)



హెచ్చరిక బోర్డు లేని మూలమలుపు

**కొడంగల్,నవంబర్ 20ప్రభాతవార్త**
రహదారులు రక్తసిక్తమవుతున్నాయి.నిత్యం ఏదో ఒక రహదారిపై ప్రమాదం.ప్రమాదాలకు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నా వందల సంఖ్యలో క్షతగాత్రులుగా మారుతున్నా ప్రమాదాలు నియంత్రించడం లో అధికారులు విఫలమవుతున్నారు.హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారి(163) మారినా నిత్యం రద్దీగా ఉండటం పలు మూలమలుపుల దగ్గర ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి.నియోజకవర్గంలోని హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై ప్రభాతవార్త కధనం.

**ప్రమాదాలకు కారణంః**
నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతున్న రహదారులపై అధికారులు ఎలాంటి ప్రమాదకర హెచ్చరిక బోర్డులు,వేగ నిరోధకాలను ఏర్పాటు చేయడం లేదు.రహదారులు ఎత్తువంపులు,మూలమలుపులు ఎక్కువగా ఉండటం రోడ్డు ఇరుకుగా ఉండి అంచులు ఎత్తుస్థాయిలో ఉండడంతో వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా ఆర్అండ్‌బి అధికారులు, ప్ర జాప్రతినిధులు గాని హెచ్చరిక బోర్డుల ఏర్పాటుపై శ్రద్ద తీసుకోక పోవడం విచారకరం.కొడంగల్ నుంచి రావులపల్లి మద్యలో మూలమలుపులు అధికంగా ఉండడంతో ప్రమాదాలు తరుచు సంభవిస్తు ఉంటాయి.కాగ ఆయా మూలమలుపుల దగ్గర ఎలాంటి హెచ్చరిక,సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి.

**ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలుః**
రహదారుల్లోని మూలమలుపులు,ఎత్తువంపుల దగ్గర ప్రమాదకర హెచ్చరిక బోర్డులు,వేగ నిరోధక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి.కొడంగల్ అంబ్కేద్కర్ చౌరస్తా,వినాయక చౌరస్తా దగ్గర ట్రాఫిక్ కానిస్టెబుల్‌ను నియమించి వేగంగా వెళ్ళే వాహనదారులపై చర్యలు తీసుకోవాలి.వాహనదారులు వేగాన్ని మించి నడపకూడదు.ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లను ధరించాలి.భారీ వాహనదారులు సీట్‌బెల్టులను పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలి.

# మేడ్చల్ నియోజకవర్గంలో 6లక్షల37వేల838మంది ఓటర్లు

-మేడ్చల్ నుంచి బరిలో 22మంది అభ్యర్థులు
-ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు
-జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో
2,397పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



మేడ్చల్ నియోజకవర్గం ముఖచిత్రం దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 20, ప్రభాతవార్త**
మేడ్చల్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 6లక్షల37వేల838మందికి చేరింది. గత నెలలో 5లక్షల 95వేల ఓట్లు ఉండగ ఇటీవలనే సుమారు 42వేల ఓట్లు ఎన్నికల నామినేషన్ల చివరి రోజు వరకు అధికంగ నమోదు కావటం జరిగింది. ప్రస్తుతం 6,37,838మంది ఓటర్లు తమ ఓటు హక్కును ఈ ఎన్నికల్లో ఓటర్లు వినియోగించుకోనున్నారు. ఈ నియోజకవర్గంలో పురుషలు 3,28,222మంది ఓటర్లు, మహిళలు 3,09,568మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 6,37,838మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వాహణ కోసం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి 580పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి 22మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఏనుగు సుదర్శన్‌రెడ్డి(బిజెపి), తోటకూర వజ్రేశ్‌యాదవ్(కాంగ్రెస్), చామకూర మల్లారెడ్డి(బిఆర్ఎస్),మల్లెపోగు విజయరాజు(బిఎస్‌పి), చింతల అంకాలమ్మ(భరోసా పార్టీ), జాకట శ్రీనివాస్(రాష్ట్ర సమన్వప్రజాపార్టీ), ఎంఎల్ఎదాసన్న (తెలంగాణ రాజ్యసమితి), బోయిని దుర్గప్రసాద్‌యాదవ్(శ్రమజీవిపార్టీ), మార్టిన్ ముడి (మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా), డాక్టర్ మమ్మద్ ముస్లీఉద్దీన్ (దేశ్ జనహిత్‌పార్టీ), ఆర్.రాజ్‌కమల్ మహారాజ్(ధర్మ సమాజ్ పార్టీ), ఒరుగంటి వెంకటేశ్వర్లు (భారత చైతన్యయువజన పార్టీ), ఎస్.అనిల్‌కుమార్ (స్వతంత్ర), కంటె సాయన్న (స్వతంత్ర), కె.పెంటాచారి (స్వతంత్ర), గడ్డం శ్యామ్‌ప్రసాద్(స్వతంత్ర), నీతష్ చారి మాసోజి(స్వతంత్ర), మిట్ట నర్సయ్య గౌడ్(స్వతంత్ర), రామచర్ల శ్రీకాంత్ (స్వతంత్ర), సదానందం గడ్డం (స్వతంత్ర), షామైక్ సారిల్ల (స్వతంత్ర), హమీద్ ఉల్ హక్ చౌదరి(స్వతంత్ర) అభ్యర్థులు మేడ్చల్ నుంచి పోటీలో ఉన్నారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు (పోలింగ్) జరగనుంది. దీనికి సంబంధించి మేడ్చల్ జిల్లా అధికార యంత్రంగ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి అన్ని ప్రణాళికలు సిద్దం చేసి సజావుగ జరగటానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గంలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్‌లో 22మంది అభ్యర్థులు, మల్కాజ్‌గిరిలో 33మంది అభ్యర్థులు, కుత్బుల్లాపూర్‌లో 15మంది అభ్యర్థులు, కూకట్‌పల్లిలో 24మంది అభ్యర్థులు, ఉప్పల్‌లో 32మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మేడ్చల్‌లో 580పోలింగ్ కేంద్రాలు ఉండగ, 6,37,838మంది ఓటర్లు ఉన్నారు. మల్కాజ్‌గిరిలో 411 పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 4,88,984 మంది ఓటర్లు ఉన్నారు. కుత్బుల్లాపూర్‌లో 582 పోలింగ్ కేంద్రాలు ఉండగ, 6,99,042మంది ఓటర్లు ఉన్నారు. కూకట్‌పల్లిలో 417పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 4,63,807మంది ఓటర్లు ఉన్నారు. ఉప్పల్‌లో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 5,29,396మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 2,397 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగ, ఈ ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లు మొత్తం 28,19,067మంది ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఐదు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు, ఈవిఎం,వివిప్యాట్ల ఏర్పాటు కోసం స్ట్రాంగ్ రూమ్‌లు,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు ఐదు చోట్ల ఏర్పాట్లు చేయటం జరిగింది. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు,పోలింగ్ జరగనుంది. డిసెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనున్నందున జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కీసర మండలంలోని హోలీమేరీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించి కూడ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి, పర్యవేక్షణకు 16మంది నోడల్ అధికారులతో పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయటానికి టీమ్‌లను కూడ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ పలు చోట్ల తనిఖీ కేంద్రాలు చెక్‌పోస్టులను కూడ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ నగదు, మద్యం అక్రమంగ తరలించకుండ ముందస్తుగ చెక్‌పోస్టులు, గట్టి నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీలు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.

## కెసిఆర్ దోపిడీ పాలనకు చరమగీతం పలకాలి

### -సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపు



చౌదరగూడలో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో సోమవారం జరిగిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ఆయన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం రోడ్‌షోలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్‌తోనే తెలంగాణ రాలేదని 1400 మంది ఆత్మబలిదానాలు, సకల జనుల సమ్మెతో రాష్ట్రం సాధ్యం అయ్యిందని, కేసీఆర్ వేలకోట్ల దోపిడి చేశారని ఆయన కూతురు మద్యం కుంభకోణం, టిఎస్‌పిఎస్‌లో ప్రశ్నాపత్రాల లీకేజీ, ప్రాజెక్టుల్లో అవినీతి, కుంభకోణాలతో బీఆర్ఎస్ నియంత పాలన సాగించిందని ఓటర్లు బీఆర్ఎస్ ను ఒడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని మేడ్చల్‌లో వజ్రేశ్‌యాదవ్‌ను చేతిగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. . ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, సీపీఐ రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేశ్, జిల్లా కార్యదర్శి డిజి.సాయిలుగౌడ్, మండల కార్యదర్శి ఎల్.ఈశ్వర్, మేడిపల్లి కార్యదర్శి కిషన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్, వార్డుసభ్యులు బోజిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయ్యేలా చూడాలి

### -ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ కె.సుదర్శన్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ కె.సుదర్శన్

**వికారాబాద్,నవంబర్ 20, ప్రభాతవార్త:** లోక్ అధాలత్‌లో అత్యధికంగా కేసులు రాజీ అయ్యేలా చూడాలని ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ కె.సుదర్శన్ బార్ అసోసియేషన్ న్యాయ వాదులను కోరారు. డిసెంబర్ 9న జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుని సోమవారం వికారాబాద్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ అదాలత్ నందు వివిధ కోర్టులలో పెండింగ్ లో వున్నా సివిల్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, రాజీ మార్గం ద్వారా పరిష్కారం కొరకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రమాద భీమా కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం కొరకు ఇ న్సూరెన్స్ కంపెనీ పానేల్ న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. దీర్ఘకాలంగా కోర్టులలో పెండింగ్ వున్నా సివిల్ కేసులలో సైతం రాజీ మార్గంలో కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని తెలిపారు. సివిల్ కేసులు లోక్ అదాలత్ లో రాజీ అయితే కట్టిన కోర్ట్ ఫీజు తిరిగి ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. త్వరలో నిర్వహించనున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి డీ.బీ.శీతల్,జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీకాంత్, బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బొమ్మరాసిపేట్ రైతులకు న్యాయం చేయండి

### -కలెక్టర్ గౌతమ్‌ను కలిసిన బాధిత రైతులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బొమ్మరాసిపేట్ గ్రామ బాధిత రైతులు విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 20, ప్రభాతవార్త :** బొమ్మరాసిపేట్ గ్రామ రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, ధరణి పోర్టల్ వచ్చిన తరువాత మాకు శాపంగ మారిందని, మా భూములకు సంబంధించి గత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు అమలు కాకుండ చూడాలని, వాటిని నిలిపివేయాలని బొమ్మరాసిపేట్ గ్రామ బాధిత రైతులు ప్రస్తుత మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వారు కోరారు. సోమవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు పలువురు విచ్చేసి జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి భూముల వివరాలను, భూములపై ఉన్న హక్కులను, ఉత్తర్వులను తెలియజేసినట్లు వారు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ గౌతమ్ సానుకూలంగ స్పందించి భూములకు సంబంధించి పూర్తిగ పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగ బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు, ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి ఎస్ఎవి సత్యనారాయణరాజు, వైస్‌ప్రసిడెంట్ వి.రామచంద్రారావు, ఎక్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కెవి రమణారెడ్డి, మరి కొందరు రైతులు ఇటీవల కొత్తగ వచ్చిన కలెక్టర్ గౌతమ్‌ను కలిసి గత కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు ఉత్తర్వులను నిలిపివేయాలని కలిసి వినతిపత్రం అందజేసి కోరామన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ బొమ్మరాసిపేట్ గ్రామంలోని కొన్ని ఎకరాల భూములపై సర్వే చేయటానికి, మార్పులకు వీలు లేదని, కోర్టు క్లియర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ గత జిల్లా కలెక్టర్ 2023అక్టోబరు 7న తన బదిలీకి ముందు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండ వాటిని నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ కోరామన్నారు. బొమ్మరాసిపేట్ గ్రామ రైతులకు ధరణి పోర్టల్ ఇబ్బందిగ మారిందని, రైతులకు తెలియకుండానే భూములు రికార్డులు మారుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్లు 323నుంచి 407వరకు గల 1065ఎకరాల భూములపై ఎటువంటి సర్వేగాని, లావాదేవీలు గాని జరగటానికి వీలు లేదని కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ బదిలీపై వెళ్లిన గత జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ గ్రామంలో ఏళ్లతరబడిగా సాగుచేసుకుంటు భూములపై పూర్తి హక్కులు కల్గి ఉన్న రైతులకు తెలియకుండ ఇతరుల పేరున నమోదు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారని ఇదీ ఎంత వరకు సబబు అని వారు ప్రశ్నించారు. మా భూములకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు కూడ ఉన్నట్లు, తమ భూములు ఇతరులకు ఎలా మార్చుటానికి ఉత్తర్వులు ఆదేశాలు ఇస్తారని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై తాము కూడ న్యాయస్థానంను ఆశ్రయిస్తామని బాధిత రైతులు పేర్కొన్నారు.

# భాష వివక్షత కాకుండా పిల్లల హక్కులను కాపాడాలి

-రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి

-తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల దినోత్సవం



తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల దినోత్సవం సందర్భంగ ప్రతిజ్ఞ చేయించిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి,పాల్గొన్న ఎంఇఓ, హెచ్ఎం,ఉపాధ్యాయులు, విద్యార్థులు

**శామీర్‌పేట, నవంబరు 20, ప్రభాతవార్త**

బాష వివక్షత కాకుండ పిల్లల హక్కులను కాపాడాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల దినోత్సవం సందర్భంగ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. బాలలు హక్కులు పరిపూర్ణంగ వాళ్ల హక్కులను వినియోగించుకునేలా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ సందర్భంగ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి మాట్లాడుతూ ప్రతి బిడ్డ..ప్రతి హక్కు అనే నినాదంతో అంతర్జాతీయ బాలల దినోత్సవంను బాలల మధ్య జరుపుకోవటం జరుగుతుందన్నారు. ప్రతి బాలబాలికలు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి పొందే హక్కులను పిల్లలందరు తెలుసుకునేలా పిల్లలచేత అందరిచేత ప్రతిజ్ఞ చేయించటం జరిగిందన్నారు. పిల్లలను కించపరిచే విధంగ, వివాదాలకు గురికాకుండ రక్షించటం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినచో, వెంటనే పిల్లల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబరు 1098లేదా 112కు తెలియచేయాలని అన్నారు. పిల్లల పట్ల కుల,మత, జాతి, లింగ, అంగవైకల్యం, భాష వివక్షత కాకుండ పిల్లలందరి హక్కులను కాపాడాలని ఆమె కోరారు. ఏదైనా మానసికంగ, శారీరకంగ, లైంగికంగ వేధింపుల నిర్లక్ష్యానికి గురికాకుండ సురక్షణ వాతావరణంలో కల్గి ఉండాలని చెప్పటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వసంతకుమారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ కీర్తన, వారి సిబ్బంది, పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మక్క గెలుపుకోసం టీఆర్ఎస్ నాయకుల ప్రచారం

**రామాయంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :**

మెదక్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు కోసం స్థానిక పార్టీ ప్రజా ప్రతినిధులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఐరేని బాలుగౌడ్, ఎస్కే హైమద్, పార్టీ నాయకులు కన్నాపురం కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ, మీ ఓటు కారు గుర్తుకు వేయాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. సోమవారం నాడు మూడోవాడలో ఎన్నికల ప్రచారం చేసి పద్మక్కను ముచ్చటగా మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. మళ్లీ పద్మక్క గెలుస్తేనే మెదక్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, నిన్న మొన్న వచ్చిన నాయకులకు ఓటేస్తే మెదక్ నియోజకవర్గం మళ్లీ వెనుక వరుసలోకి వెళ్తుందన్నారు. ప్రచారం కార్యక్రమంలో పార్టీ నాయకుడు విద్యాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**హవేళిఘనపుర్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

హవేళి ఘనపురం మండలంలో సోమవారం నాడు కార్తీక మాసం సందర్భంగా మండలంలో ఉన్న శ్రీ ముత్తయ్య కోట సిద్దరామేశ్వర స్వామి ఆలయం రాజపేట కాశి విశ్వనాథుని ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం పురస్కరించుకొని ముత్తకోట సిద్దిరామేశ్వర స్వామి ఆలయంలో మాసం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఉదయం రుద్రాభిషేకం మహా అలంకరణ ఆకాశ దీప దర్శనం స్వామివారికి ప్రదోషకాలు పూజలు ఉసిరి చెట్టు కళ్యాణ మహోత్సవం, లక్ష వత్తుల దివ్యపకరణ కార్తీక పౌర్ణమి రోజు దీపోత్సవం పల్లకి చావా ఊరెగింపు మహాశివరాత్రి రోజు రుద్రాభిషేకం లక్ష్మీ పురస్కరించుకొని చివరి రోజు స్వామివారి పల్లకిసేవ ఊరెగింపు భజన కార్యక్రమాలు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు గోవింద మహరాజు తెలిపారు. మాస శివరాత్రి పండగ సందర్భంగా ఆలయానికి పెయింటింగ్ లైటింగ్‌ల కొరకు భక్తులు తోచిన సహాయం చేయవలసిందిగా కోరారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, స్వామి వారి సేవలో కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ స్వామి వారి కార్యక్రమాలను కాలంలో నిర్వహించాలని భక్తులను కోరారు. ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో ప్రధాన అర్చకులు గోవింద మహరాజు హర్షం వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి

**చిన్నశంకరంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:**

గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలన జిల్లా పంచాయతీ అధికారి సతీష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం చిన్నశంకరంపేట పంచాయతీ కార్యలయాన్ని సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాలలో కాని, పట్టణాలలో కాని పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. పారిశుద్ధ కార్మికుల చేత చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమవలు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. రహదారుల వెంట ఎండిపోయిన మొక్కలను తొలగించి రొడ్డుకు ఇరువైపుల మొక్కలను మళ్లి నాటాలని సూచించారు.

## ఆర్‌వో కార్యాలయాన్ని సందర్శించిన వ్యయ పరిశీలకులు

**నర్సాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని రిటర్నింగ్ కార్యాలయాన్ని(ఆర్‌వో) సోమవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసంద ర్భంగా కార్యాలయంలోని రికార్డులను, ఎన్నికల బరిలో నిలిచిన అభ్య ర్థుల అకౌంట్‌లను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బందికి తగు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నఅభ్యర్థులు వివరాలను వారి అకౌంట్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), నవంబర్ 20, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో సోమవారం జరిగింది. భూం పల్లి ఎస్ఐ భువనేశ్వరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన డప్పు నర్సయ్య (68) ఇంటి నుండి చాయ్ బయ టకు తాగడానికి వెళ్లాడు. చాయ్ తాగి తిరిగి ఇంటికి వస్తున్న క్రమం లో ప్రధాన రహదారిపై భూంపల్లి నుండి రామయంపేట వెళుతున్న బైక్ నర్సయ్యను ఆదివారం ఢీ కొట్టడంతో తలకు త్రీవమైన గాయం కావడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు నర్సయ్య సోమవారం మృతి చెందడం జరిగింది. మృతుని కుమారుడు రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిం దని ఎస్ఐ భువనేశ్వరావు తెలిపారు.

## సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించడమే లక్ష్యం

శామిర్‌పేట నవంబరు20,ప్రభాతవార్త : ఇంటర్నేషనల్ ఫ్రాడ్ అవేర్‌నెస్‌లో భాగంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో దేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ అండ్ డిటెక్షన్ అనే అంశంపై ఒక రోజు సదస్సును నిర్వహించింది. అంతర్జాతీయ వంచనల జాగృతి వారోత్సవాన్ని వరుసగా 4వ ఏడాది నిర్వహిస్తుండగా సైబర్ వంచనల జాగృతి కార్యక్రమాలలో సైబర్ నేరాల నివారణపై వారి అభిప్రాయాలు, అనుభవాలు ,ఉత్తమ అభ్యాసాలను తెలియజేస్తూ సైబర్ భద్రత,స్థితిస్థాపకతను పెంపొందించేందుకు కచ్చితమైన చర్య తీసుకోదగిన సిఫార్సులను రూపొందించేందుకు నిపుణులు,అభ్యాసకులు,విధాన రూపకర్తలు మరియు వాటాదారులకు వేదికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

-ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల సంక్షేమం

-రంగన్నతోనే ఫార్మాసిటి రద్దు

**యాచారం, నవంబర్20, ప్రభాతవార్త..**

మార్పుతోనే నిరుపేదల సమక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టి రాష్ట్ర ప్రచార కన్వీనర్ తీన్మార్‌మల్లన్న అన్నారు. సోమవారం మండల పరిదిలోని చింతపట్ల, మల్కిజ్‌గుడ్, మేడిపల్లి, నానక్‌నరగ్, తాడిపర్తి, కుర్మిద్ద, నజ్దిక్‌సింగారం, నందివనపర్తి గ్రామాలలో జోరుగా ప్రచార కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టి ప్రచార కన్వీనరగ్ తీన్మామార్ మల్లన్న, టీం సభ్యులు సుధర్శన్‌తోపాటు యాచారం మాజి ఎంపిపిలు రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతిశ్రీనివాస్‌నాయక్, వైస్‌ఎంపిపి కోదవకంటి శ్రీనివాస్‌రెడ్డి, అమృత సాగర్‌లు ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డిరంగారెడ్డి మాట్లాడుతూ..విధ్య వైధ్యం బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరిదు పెంచారని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం చౌకగా అందించేందుకు కృషిచేస్తుందన్నారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపిటవేసి రైతుల అభ్యునతికి కృషి చేస్తుందన్నారు. ఇందీరాగాం ధీ, రాజీవ్‌గాందీల త్యాగాల ఫలం నేడు జాతీయ రంగ సంస్థలు పని చేస్తున్నాయని గుర్తు చేశారు. కేసిఆర్ అధికారం కాపాడు కోవడానికే సంక్షేమ పథకాలను చెపట్టారని నిరుపేదలకు అందని ద్రాక్షల పథకాలు ఉన్నాయని అన్నారు. దళిత బందు ఎవ్వరికోసం కేవలం దళితులను మభ్యపెట్టడానికే అన్నారు. ఎస్‌సి ఎస్‌టి బిసి కార్పోరేషన్‌లు ఎకడ పోయయని వాటి నిధులు దుర్వినియోగం అయ్యాయని బందుగు బలహీన వార్గల ప్రజలు గమనించాలని కోరారు. ఫీజు రిహింబర్స్‌మేంట్ ఎకడకు పోయిందని, అరోగ్యశ్రీ ఎక్కడకి పోయిందని, 108 కనుగుమరుగు అయ్యిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలో ఫీజు నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఫార్మాసిటి పేరుతో కెసిఅర్ కెటిఅర్ వేలకోట్ల రూపాయలు లబ్దిపోందారని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తై రైతులకు భూములు తిరిగి అప్పగిస్తుమని డబ్బులు మికేనని అన్నారు. ఫార్మా భూసేకరణలో రైతులకు 8లక్షలు 16 లక్షల పరిహారం చెల్లించి వాటిని కంపెనిలకు కోట్ల రూపాయల విక్రయించడం జరిగిందని అరోపించారు. బిఅర్ఎస్ ప్రభుత్వతం మోసాన్ని ప్రజలు అందరు గమనించాలని తగిన గుణపాఠం చెప్పలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అందరు మార్పును కోరుకుంటున్నారని కెసిఅర్ కెటిఅర్‌లకు తగిన మూల్యం చెల్లించే రోజు దగ్గరలోనే ఉందని ఎద్దేవ చేశారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఎంతో గోప్పదని ప్రజా సంక్షేమ ప్రజలకు మంచి జరుగాలంటే మార్పుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో నీయంత పాలన కోనసాగుతుందన్నారు. ప్రజలు అలోచించి మార్ప కోసం నిర్ణయం తీసుకోక పోతే తెలంగాణ రాష్ట్రం అప్పల పాలైయి మరో వేనుజూలలా మారుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంప్పన్నులకు సంక్షేమం కాకుండ నిరుపేదల సంక్షేమ కోసం నిరంతరం కృషిచేస్తుందన్నారు. మార్పుతోనే సమసమాజ నిర్మాణం సాధ్యమని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టి మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ్మా, చింతపట్ల సర్పంచ్ సరిత పాండురంగారెడ్డి, మల్కిజ్‌గుడ సర్పంచ్ చీర్ర యాదమ్మ, మేడిపల్లిలో మాజి ఎంపిటిసి మొటే శ్రీశైలం, నానక్‌నరగ్ మాజి సర్పంచ్ ముత్యాల వెంకట్‌రెడ్డి, తాడిపర్తి సర్పంచ్ దూసరమేష్, కుర్మిద్ద సర్పంచ్ బందేరా జేశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, నందివనపర్తిలో నేర్రె శ్రీశైలం, షాహిద్, సాజిద్, కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.



ప్రచార కార్యక్రమంలో మల్‌రెడ్డిరంగారెడ్డి, తీన్మార్‌మల్లన్న, మర్రి నిరంజన్‌రెడ్డి



మాజి ఎంపిపిలు రాచర్ల వెంటేశ్వర్లు, జ్యోతిశ్రీనివాస్‌నాయక్ అమృతసాగర్, సర్పంచ్ సరితపాండురంగారెడ్డి

## ప్రజా సమస్యలు పట్టించుకోని మల్లారెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి : వజ్రేశ్ యాదవ్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గత ఐదేండ్ల కాలంలో తన స్వంత ఆస్తులు పెంచుకున్నడూ తప్పితే ప్రజల సమస్యలు పరిష్కరించలేదని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, కొర్రెముల, ప్రతాప సింగారం తదితర గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిమేస్టో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారం చేపట్టిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఆసరా ఫించన్లను రెండు వేల నుండి నాలుగు వేలకు పెంచుతామని అన్నారు. ఐదు వందల రూపాయలకే వంటగ్యాస్ సిలేండర్లు అందిస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వనున్నారని అన్నారు. మరో పది రోజుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థితో పాటు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేశ్, బి బ్లాక్ అధ్యక్షుడు వి. మహేశ్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్, నాయకులు కవాడీ మాధవరెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, కందకట్ల సందీప్ రెడ్డి, వామన్ రెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్, డొంకెని శంకర్ గౌడ్, కొత్త బిక్షపతి, అవుశాపూర్ దేవాలయ కమిటీ చైర్మన్ పన్నాల మల్లారెడ్డి, మాజీ సర్పంచులు బత్తు రామలింగం గౌడ్, పడమటి వెంకట్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు బత్తుల కృష్ణా గౌడ్, గంగీ శంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మండలంలో :** కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, చౌదరిగూడ, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, శామీర్‌పేట్ మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్‌లతో కలిసి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, ఎంపిటిసి గట్టగల్ల రవి, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇక్బాల్, మాజీ ఎంపిటిసిలు కందుల కుమార్, నర్రి శ్రీశైలం, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు గాయరు విశ్వనాథం, కంట్లం చెన్నప్ప, జవాజి సత్తయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు నర్సింహ్మా, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, బండ్లగూడెం వాణిగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్, మాజీ వార్డుసభ్యులు మెట్టు రమేశ్, బింగి యుగంధర్‌గౌడ్, పసులాది నర్సింగ్ రావు, గ్రామకమిటీల అధ్యక్షులు సామల అమర్, పరమేశ్‌యాదవ్, కట్ట అంజనేయులు, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, మర్పక రాజిరెడ్డి, బింగి రాజేందర్, బలరాం, కార్తీక్, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



అవుశాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్, ప్రక్కన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

-విధులకు వెళ్తున్న సమయంలో ఘటన

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య తెలిపిన కథనం ప్రకారం...కందుకూర్ మండలం, కొలన్‌గూడ గ్రామానికి చెందిన ఆదర్ల సత్తయ్య (50) ఫలక్‌నామా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విదులు నిర్వహిస్తున్నాడు. రోజూ లాగానే ఉదయం సుమారు 5:30గలంటల సమయంలో కొలన్‌గూడ నుండి టిఎస్ 08 ఈడి 5465 గల తన ద్విచక్ర వాహనంపై డ్యూటికి బయలుదేరాడు. పోచారం రైస్ మిల్ వద్దకు రాగానే ఎపి 29 వి 9169 నెంబరు గల లారీ ముందు నుండి ఢీ కొట్టింది. దీంతో లారి టైరు తలపైనుండి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిద్రమత్తులో రాష్ డ్రైవింగ్ తోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుమారుడు ఆదర్ల సాయికిరణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## భజరంగ్‌దళ్ కార్యకర్త ఆత్మహత్య

-నాయకుల శ్రద్దాంజలి..సంతాపం

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:** పనివాళ్లతో గొడవ జరుగడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సాయినగర్‌కు చెందిన గుర్రం గాంధీ (38) ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు తన స్నేహితులు రత్నరాజు, సురేశ్‌లతో కలసి మాస్టర్ బేకరీ వెనుక ఉన్న సురేశ్ ఇంట్లో పార్టీ చేసుకోగా తిన్న బిర్యానీ ఖాళీ ప్యాకెట్లను సురేశ్ ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పారేశాడు. దీంతో అక్కడ పనిచేస్తున్న వారు కవర్లు ఇక్కడ ఎందుకు వేశారని సురేశ్‌తో గొడవ పడగా గాంధీ, రత్నరాజులు కూడా వచ్చి పనివాళ్లను తిట్టారు. గొడవ పెద్దగా కావడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఇరువర్గాలను సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. గాంధీ తల్లి సరస్వతీ వచ్చి గాంధీని ఇంటికి తీసుకువెళ్లింది. సాయంత్రం 5 గంటలకు గాంధీ ఇంట్లో కనిపించకపోవడంతో బాత్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉన్నాడు. స్థానికుల సహాయంతో ఆమె గాంధీని ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని వివరాలు సేకరించి శవాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించారు. గొడవ జరగడంతో తీవ్ర మనోవేధనకు గురైన గాంధీ క్షణికావేశంతో చీరతో బాత్‌రామ్‌లో ఇనుపరాడ్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోస్టుమార్టమ్ అనంతరం గాంధీ శవాన్ని సాయినగర్‌కు తరలించగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు వచ్చి శ్రద్దాంజలి ఘటించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గాంధీ భజరంగ్‌దళ్ సహ సంయోజక్ నాయకునిగా పని చేస్తున్నాడు. భజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు, అతని మిత్రులు పెద్ద సంఖ్యలో చేరుకోగా సోమవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ అనురాధ, వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు మల్లికార్జునరాజు గాంధీ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

-సీలింగ్, లావుని భూములకు పట్ట హక్కులు ఇస్తాం : కెఎల్ఆర్ హామీ



**మహేశ్వరం నవంబర్ 20 (ప్రభాతవార్త)**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీలింగ్, లావుని భూములకు ప్రభుత్వ పట్ట హక్కులు కల్పిస్తుందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) స్పష్టంచేశారు. మహేశ్వరం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. మండల పరిధిలో సోమవారం రెండవ విడతగా ఘట్టుపల్లి, పెండ్యాల డబిల్‌గూడ, మన్‌సాన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొని బిఆర్ఎస్, బిజెపి పార్టీల పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ డిసెంబర్‌లో అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే పేద ప్రజల నుంచి అతి తక్కువ దరలకు సిలీంగ్, లావుని భూములను తీసుకున్న వారి నుంచి తక్షణమే రద్దు చేసి తిరిగి పాత రైతులకే పూర్తిగా పట్ట హక్కులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇందీరగాందీ హాయంలో పేదలకు ఉచ్చింతగా భూములు ఇస్తే ప్రస్తుతం తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన కెసీఆర్ ఆయన కుటుంభ సభ్యులు అతితక్కువ ధరలకు భూములు కాజేస్తు వందలాది కోట్లు సంపాదిస్తున్నారని ఆయన ఆరోపించారు. కెసీఆర్ కుటుంబాన్ని తరిమి కొట్టె రోజులు దగ్గర పడ్డాయని ఎట్టి పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదని కాంగ్రెస్ పార్టీ అత్యదిక స్థానాలు కైవాసం చేసుకోని అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల తప్ప పేద ప్రజలకు స్థానిక శాసన సభ్యురాలు మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రత్యేకంగా చేసిందంటు ఏమి లేదని. కాంగ్రె స్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి స్థానిక ప్రజలకు మోసం చేసిన సబితాఇంద్రారెడ్డి ఓట్లు అడిగే హక్కు లేదని తిరిగి ఓట్లు అడిగడానికి వస్తున్న సబితాఇంద్రారెడ్డిని ఇంటికి పంపాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం బడంగ్‌పేట్ మేయర్ టిపిసిసిప్రచార కమిటి కార్యధర్శి చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు మంత్రి సబితాఇంద్రారెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్థానికంగా మంత్రిగా కొనసాగుతున్న సబితా పేద ప్రజలకు ఏమి సహాయం చేశారని ఓట్లు అడుగుతున్నారని ఆమే ప్రజలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కొర్రపోల్ రఘుమారెడ్డి, సిపిఐ పార్టీ నాయకులు దత్తునాయక్ పి యాదయ్యలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఈశ్వర్‌ముదిరాజ్, అవుల యాదయ్య, మంత్రి బాల్‌రాజ్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కె దశరత, పొరండ్ల మాజీ సర్పంచ్ దామోదర్‌రావు, మంత్రి అంజయ్య, నందిగామ నర్సింహ్మా, మాజీ ఎంపిటిసి ఎల్ హరికిషన్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రమౌలి, తదితరులు పాల్గోన్నారు. పెండ్యాలో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి పలువురు నాయకులు మండల మాజీ జడ్పీటిసి యాచారం జంగయ్య, గ్రామ మాజీ ఉపస ర్పంచ్ మండల కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు హన్మంత్‌రెడ్డి, పెండ్యాల గ్రామ ఉప సర్పంచ్ గౌస్‌బాయ్, అంజీరెడ్డిలు కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్ విజయభేరి సభకు తరిలిన రెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు

**నర్సాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరియాత్ర సభకు మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల తరిలివెళ్లారు. ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, రెడ్డిపల్లి గ్రామఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ అధ్వర్యంలో గ్రామంలోని కాంగ్రె స్‌నాయకులు కాంగ్రెస్ విజయభేరి యాత్ర సభకు తరిలివెళ్లడం జరిగింది.



చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్ సమక్ష్యంలో చేవెళ్ల మండలం కమ్మెర గ్రామానికి చేందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అద్వర్యంలో సుమారు 100 మంది యువకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. కుమ్మెర గ్రామానికి చేందిన కావాలి కుమార్, మహ్మద్ హుస్సేన్ పెద్ద ఎత్తున కాంగ్రేస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈ కార్యమ్రంలో సీనియర్ కాంగ్రేస్ నాయకులు పడాల ప్రభాకర్, పడాలు రాములు, ఆగిరెడ్డి, బండారి వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బల్ల వీరేశం, మద్దుల శ్రీనివాస్, సూర్యపేట శ్రీను, గోపి, మహ్మద్, శంకర్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, రాజ్‌కుమార్, గోనే జంగారెడ్డి, మాదవరెడ్డి తదితరులున్నారు.

## మాదిగలకు రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

మాదిగ ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎంఆర్‌పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాదిగలు గత 3 దశాబ్దాలుగా మంద కృష్ణమాదిగ నేతృత్వంలో వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉషామెహ్రా కమిటీతో కాలయాపన చేసి మాదిగలను మోసం చేసిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి వర్గీకరణపై మరచిపోయారని పేర్కొన్నారు. వర్గీకరణ లేక మాదిగలు విద్యా, ఉద్యోగాలలో వెనుకబడి పోతున్నారని మాల వర్గాల మాటలు నమ్మి పదవుల్లో సీఎం కేసీఆర్ మాలనేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి వర్గంలో ఒక్క మాదిగ కూడా లేరని నామినేటెడ్ పోస్టులు కూడా మాలలకు ఇచ్చారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వరూప మహాసభలో మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణకు కమిటీ ఏర్పాటు చేసి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతామని మంద కృష్ణమాదిగకు హామీ ఇచ్చారని తెలిపారు. మంద కృష్ణ పిలుపుతో రాష్ట్రంలో ఎంఆర్‌పీఎస్ బిజెపికి మద్దతు ఇస్తుందని మేడ్చల్‌లో సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎంఆర్‌పీఎస్‌లో బీఆర్ఎస్ తొత్తుగా ఒక వర్గం తయారు చేశారని వారి మాటలు నమ్మవద్దని వర్గీకరణకు వాగ్దానం చేసిన బిజెపికి మద్దతు ఇస్తున్నామని బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో బిజెపి ఎస్‌సీ సెల్ జిల్లా అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్, ఎంఆర్‌పీఎస్ ఘట్‌కేసర్, మేడ్చల్, మేడిపల్లి మండలాల అధ్యక్షులు గద్దెల రవి, పరశురాం, బండారి సాయి, ఎంఎస్‌ఎఫ్ నాయకులు త్రినేత్ర, నాయకులు అంజనేయులు, బాలనర్సింహ్మా, నరేందర్, స్వామి, బాలయ్యలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన పోలీసులు

**మర్కుక్, నవంబర్ 20 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కర్కపట్ల గ్రామానికి చెందిన లగాన్ దేవ్‌కుమార్ ఈనెల 17న సాయంత్రం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయ గా పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం బాధితున్ని మర్కుక్ పోలీస్‌స్టేషన్‌ను పిలిపించి మొబైల్‌ఫోన్ అప్పగించారు.

**Format C-1**
*(for candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases
*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of candidate: SHRI B MANOHAR REDDY S/O LATE.B.BALKISHTA REDDY H.NO: 2-2-162/A, SHANTHI NAGAR, TANDUR TOWN, VIKARABAD DIST
Name of political party: INDIAN NATIONAL CONGRESS
Name of Election: LEGISLATIVE ASSEMBLY – 2023
Name of the State: TELANGANA
*Name of Constituency: 56-TANDUR ASSEMBLY CONSTITUENCY

I B MANOHAR REDDY (name of candidate), a candidate for the above mentioned election declarefor public information the following details about my criminal antecedents:

TABLE

| | | | | |
|---|---|---|---|---|
| (a) | Case No. | NIL | NIL | NIL |
| (b) | Name of the Court | NIL | NIL | NIL |
| (c) | Sections or Acts/Codes involved (give no. of the section e.g. Section of IPC, etc.). | NIL | NIL | NIL |
| (d) | Brief description of offence for which convicted | NIL | NIL | NIL |
| (e) | Dates of orders of conviction | NIL | NIL | NIL |
| (f) | Punishment imposed | NIL | NIL | NIL |
| (g) | Whether any appeal has been filed against conviction order (Mention YES or NO) | NO | NO | NO |
| (h) | If answer to (g)above is YES, give details and present status of appeal | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

(6A) I have given full and up-to-date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraphs (5) and (6)

(candidates to whom this item is not applicable should clearly write NOT APPLICABLE IN VIEW OF ENTRIES 5(I) AND 6 (I), above.

Sd- B MANOHAR REDDY,56 – TANDUR Candidate.

**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**
Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**
Name of Election: **LEGISLATIVE ASSEMBLY**
*Name of Constituency: **83 - KALWAKURTHY**
**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w, 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.

## కార్తీక మాసం ప్రత్యేక పూజలు



కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా శంకర్‌పల్లిలోని శివాలయాల్లో పూజలు చేస్తున్న భక్తులు

**శంకర్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**
కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా శంకర్‌పల్లిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు, భక్తులు ఉదయాన్నే స్నానం ఆచరించి శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తమ కోరికలు కోరుకుని ఆలయాలలో కార్తీక దీపాలను వెలిగించారు. మండలంలోని మహిమాన్విత మరకత శివాలయంలో మహరాజ్ పేట్ మాజీ ఉప సర్పంచ్, ఎంపిటిసి కరవి ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సదానందం, శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### శంకర్‌పల్లి వాసికి మిస్టర్ తెలంగాణ గోల్డ్ మెడల్ అవార్డు



మిస్టర్ తెలంగాణ గోల్డ్ మెడల్ అవార్డు పొందిన రవి యాదవ్

**శంకర్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని అల్వాల్ ప్రాంతంలో నిర్వహించిన మిస్టర్ తెలంగాణ పోటీల్లో శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వైల్డ్ ఫిట్ జిమ్ కోచ్ రవి యాదవ్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిస్టర్ తెలంగాణ గోల్డ్ మెడల్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా వ్యాయామం వైపు మొగ్గు చూపాలని అన్నారు.

### పురాతన శివాలయంలో కార్తీక మాస పూజలు



**ఆమనగల్లు నవంబరు20,ప్రభాతవార్త :**
కార్తీక మాసం సందర్భంగా భక్తుల పూజలతో శివాలయాలు విరజిల్లుతున్నాయి. అభిషేకాలు ప్రత్యేక పూజలతో శివలింగాలను పూజించి తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. కాగా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో పురాతన శివాలయంలో కార్తీకమాసం శోభ సంతరించుకుంది. కార్తీక మాసంలోని తొలి సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి చెరుకు అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా పలు శివాలయాలు విద్యుత్ దీపాలంకరణతో జిగేల్మంటున్నాయి.

### భీంభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి పిలుపు**



చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన భీంభరత్‌ను గెలిపించాలని చన్‌వల్లి గ్రామంలో ప్రచారంలో ప్రచారం చేస్తున్న ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ళ, నవంబర్ 20, ప్రభాతవార్త**
చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్ల మండలం ఇక్కరెడ్డగూడ, చన్‌వల్లి గ్రామాలల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్లలో మార్పు వస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందించిందన్నారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణాలను మాఫీ చేసిందన్నారు. చేవెళ్లలో ఎం అభివృద్ధి జరుగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజెపి పార్టీలను చిత్తుగా ఓడగొట్టాలన్నారు. వహిళలు స్వచ్చందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన బీంభరత్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు దేవర సమతవెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గోనే సరితాప్రతాప్‌రెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి, సీనియర్ నాయులు ఆగిరెడ్డి, కాసుల రమేష్, జూకన్న గారి శ్రీకాంత్‌రెడ్డి, ఎర్ర మల్లేష్, మల్లేష్ యాదవ్, పడాల ప్రభాకర్, పడాల రాములు, చన్‌వల్లి జంగారెడ్డి, గుడిపల్లి శ్రీరాంరెడ్డి, బండారి వెంకట్‌రెడ్డి, గుండాల రాములు, తలారి వెంకటేష్, యాలాల మహేశ్వర్‌రెడ్డి, బండారి శ్రీకాంత్‌రెడ్డి, సాలే శ్రీకాంత్, బూరాన్ సురేష్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.



చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్ సమక్షంలో చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చేందిన బిజెపి ప్రధాన కార్యదర్శి జి.రమేష్ యాదవ్, గ్రామ ఉపాధ్యక్షుడు బి.రాంచంద్రయ్య, నాయకులు ఎస్.రాము, జి.కుమార్‌లు ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అద్వర్యంలో సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడాల ప్రభాకర్, పడాలు రాములు, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, రాజ్‌కుమార్, గోనే జంగారెడ్డి, మాదవరెడ్డి తదితరులున్నారు. (చేవెళ్ల ప్రభాతవార్త)

# లోకల్ ఎమ్మెల్యే డాక్టర్‌కి తక్కువ యాక్టర్‌కు ఎక్కువ

**- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



ఇజ్రా చిట్టంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**కోట్‌పల్లి, నవంబరు 20, ప్రభాతవార్త;** లోకల్ ఎమ్మెల్యే డాక్టర్‌కి తక్కువ యాక్టర్‌కు ఎక్కువ...కబ్జాదారులకు తెలవకుండా ఇతరులకు అమ్మిన ఘటనలో ఆనంద్ హస్తం ఉందని అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మోమిన్‌పేట్ మండలం చంద్రయన్‌పల్లి, ఎన్కెపల్లి, మొరంగపల్లి, వెల్‌చాల్, దుర్గంచెర్వు, ఇజ్రా చిటంపల్లి, సైదలాపూర్, కేసారం, బార్వాద్, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు పెద్ద ఎత్తున్న ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఆనంద్‌కు నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, ఆయన డాక్టర్‌కు తక్కువ యాక్టర్‌కు ఎక్కువని, ఇజ్రా చిటంపల్లిలో కబ్జాదారులకు తెలియకుండా బీఆర్ఎస్ నాయకులు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన ఘటనలో ఆనంద్ హస్తం ఉన్నదన్నారు. ప్రజలు ఇప్టికైనా ఆలోచించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తన ు అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నాని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మె పరిస్థితి ప్రజలు లేరన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని అయన ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
**కొట్‌పల్లి మండలంలో :** వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలాంటి బీఆర్ఎస్ పార్టీకి మనకోద్దు అని అభివృద్ధి పనులు చేసే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, అన్నారు సోమవారం కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత్‌రాములుగౌడ్, నర్సింహరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సిరి, బి,విశ్వనాథం, రవి, భీమయ్య, వై,రాజు, కె,అనిల్, పాల్గొన్నారు.
**మర్పల్లి మండలంలో :** మర్పల్లి మండలంలోని తుమ్మలపల్లి, మల్లికార్జునగిరి, గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ నాయకులు జిల్లా గ్రందాలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి, టి.డి.పి మాజి జిల్లా అద్యక్షులు సుబాష్‌యాదవ్, మండల పార్టీ అద్యక్షులు రవెందర్, సురేష్‌కుమార్, సాయి, పటేల్‌రాజు ధరంసింగ్ సురేష్ ఆశోక్ తదితరులు నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాం గ్రేస్ పార్టీకి ఓటు వేసి మాజి మంత్రి గడం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.
**పట్లూర్ పోటా పోటి ప్రచారం:** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రచారంపోటా పోటిగా సాగింది ఎంపిటీసి స్వప్నసురేష్, మాజి సర్పంచ్ సురేష్. పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామలో ర్యాలి నిర్వహించారు కంగ్రేస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.

# ఆరు గ్యారంటీలతో అధికారం ఖాయం



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నేరెట్ల మహేందర్‌గౌడ్

**-పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షురాలు మీనాక్షినటరాజన్**
**-కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులు**

**షాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఆరు గ్యారంటిలతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని జాతీయ రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షురాలు మీనాక్షినటరాజన్ ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ అభ్యర్థి పామెన భీం భరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు రాంరెడ్డి, పీసరి సురేందర్‌రెడ్డి, జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్‌తో కలిసి షాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో కలిసి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం లూటీ చేసి, భ్రష్టు పట్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకుని ఇష్టానుసారంగా అనేక పథకాల్లో దోపిడిలు చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయాలు లూటీ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత ్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలతో తెలంగాణ ప్రజలు విసుకు చెందారని ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో దోహద ప టడిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటి పథకాలను తీసుకువచ్చిందన్నారు. రేపు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు....**
మాచన్‌పల్లి, అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ చెందిన నేరెట్ల మహేందర్‌గౌడ్‌తో పాటు సుమారు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే షాబాద్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులుగా గౌసియా బేగం, లక్ష్మిలు జాతీయ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. పార్టీచేరిన వారిలో సత్యనారాయణరెడ్డి, వెంకటయ్య, పర్వతాలు, అంజయ్య, రాజు, శ్రీనివాస్‌గౌడ్, సత్యం, చందన్‌వెల్లి గ్రామానికి చెందిన భూనిర్వాసితుల సంఘం నాయకులు శోభవేమారెడ్డిలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు యాలాల మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, ఖాజమియా, రషీద్ పటేల్, నరేందర్‌రెడ్డి, పెంటారెడ్డి, తమ్మలి రవీందర్, జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, మల్లేష్, ఆశోక్, పొన్న జయమ్మ, వెంకట్‌రెడ్డి, నాయకులు రాహుల్ గుప్తా, యాదయ్య, చెన్నయ్య, రవినాయక్, నర్సింలుగౌడ్, నరేందర్ ఉన్నారు.

## మీడియా,ఎంసిఎంసి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ భారతి హోలికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది, హైదారాబాద్ నవంబర్ 20(ప్రభాతవార్త):**
మీడియా, ఎంసిఎంసి కేంద్రం కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి సోమవారం సందర్శించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయములో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్‌ను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి భారతి హోలికేరి సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మీడియా కేంద్రంలో రికార్డింగ్‌ను, ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఐ.డి.ఓ.సిలో నెలకోల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరును గమనించారు. చెక్‌పోస్టల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును కంట్రోల్ రూంలో జిపిఆర్ఎస్ విదానం ద్వారా పర్యవేక్షిస్తున్న విదానాన్ని పరిశీలించారు.



మీడియా, ఎంసిఎంసి కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

## మండల ప్రజలతో కాంగ్రెస్ సమావేశం



**బషీరాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:** కాళీమాత (ఆరమైసమ్మ) సాక్షిగా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తామని బషీరాబాద్ మండల ప్రజలు హామీ ఇచ్చారు. హైదరాబాద్ సమీపంలోని కాళీమాత ఆలయం వెనకాల ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశానికి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న బషీరాబాద్ మండల ప్రజలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి సోదరుడు రాంరెడ్డి, బషీరాబాద్ మండల సెక్రటరీ శ్రీహరి, పార్టీ నాయకులు బిచ్చిరెడ్డి, దానం సాయిలు, నాగేష్, వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంసాన్ పల్లి (బి) గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధికి గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. బుయ్యని గెలిచిన తర్వాత తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాగా ఈ సమావేశానికి ఇరు గ్రామస్థులకు పిలిచి తమ సమస్యలు చెప్పుకొనే అవకాశం కల్పించలేదని అధ్యక్షత వహించిన వ్యక్తిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.
**ఆయా గ్రామాలల్లో :** మండల పరిధిలోని గ్రామాలల్లో కాంగ్రెస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. సోమవారం బషీరాబాద్ మండల పరిధిలోని మర్పల్లి గ్రామంలో వాల్మికి నరేష్, మైల్వార్ గ్రామంలో బిచ్చిరెడ్డి, సాయిలు, నాగేష్, కోత్లాపూర్‌లో సర్పంచ్ రవీందర్, మంథట్టిలో ఎంపిటిసి శ్రీధర్, అల్లాపూర్‌లో శేఖర్ గౌడ్, బిచ్చం రవీందర్, బిచ్చం సురేష్, ఐలాపూర్ సురేష్, కుప్పన్ కోట్ తండాలో స్థానిక సర్పంచ్ పద్మ, ఎంపిపి కరుణ, బషీరాబాద్ సర్పంచ్ ప్రియాంక, కోర్విచేడ్ ఘని సర్పంచ్ సునీత, బోజ్య నాయక్ తండా సర్పంచ్ శాంతి గ్రామస్థులతో కలిసి గడప గడప తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు.

## వెంకటసాయినగర్ కాలనీ అధ్యక్షుడిగా పార్థీవరెడ్డి

**-37 ఓట్ల తేడాతో గెలుపు 3వసారి రెడ్డి ఎన్నిక**



చౌదరిగూడ వెంకటసాయినగర్‌లో ఎన్నికైన కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటసాయినగర్ ఎకోఫ్రెండ్లీ టౌన్‌షిప్ పేజ్-1 కాలనీ అధ్యక్షులుగా గుర్రాల పార్థీవరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. కాలనీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్ష స్థానానికి పార్థీవరెడ్డి, జగదీష్ ప్యానెల్స్ పోటీపడ్డాయి. ఎన్నికల కమిటీ సభ్యులు ఎన్నికలు నిర్వహించగా మొత్తం 127 ఓట్లకు గాను 109 ఓట్లు పోలయ్యాయి. పార్థీవరెడ్డికి 73 ఓట్లు రాగా జగదీష్‌కు 36 ఓట్లు రావడంతో పార్థీవరెడ్డి 37 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు ప్రకటించారు. కాలనీ అధ్యక్షులుగా పార్థీవరెడ్డి 3వ సారి ఎన్నికయ్యారు. కాలనీ ఉపాధ్యక్షులుగా బైరగోని శ్రీకాంత్, ప్రధానకార్యదర్శిగా నాగార్జున్‌రెడ్డి, కోశాధికారిగా వెంకటేశ్వర్లు ఎన్నిక అయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఆజ్మీర్ మాల్యా, శ్రీకాంత్‌రెడ్డి, బాల్ నాయక్, కనకయ్య, సుధాకర్, బాబు, హరికృష్ణ, రంగ పురుషోత్తం, సాగర్, చరణ్‌కుమార్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయన వల్లే పార్టీకి దూరం

**-పార్టీ సంక్షోబానికి ఆయనే కారణం**
**-సొంత పార్టీ నేతలకు దక్కని గౌరవం**



**బషీరాబాద్ నవంబరు20,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి జ్వాలాలు రోజురోజుకు పెరిగిపోవడంతో నాయకులు హస్తాం పార్టీవైపు మొగ్గుచూపుతున్నారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సొంత మండలంలో వలసలు తప్పటం లేదు. మండలానికి చెందిన మరో నాయకుడు సైతం కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని విశ్వసనీయా సమాచారం .దినికి ప్రధాన కారణం ఆ నాయకుడి వల్లేనే బీఆర్ఎస్ పార్టీ సంక్షోబానికి గురవుతున్నట్లు సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సొంత పార్టీ నాయకుల పట్ల, చిన్నచూపు ,పార్టీలో తగిన గౌరవం లేకపోవటం, నోటి దూరుసుతనం, అభివృద్ధి పనులకు అడ్డంకులు ,ఇలా చెప్పుకుంటూ పోతే ఆ నాయకుడి చరిత్ర గొప్పదే, పార్టీ పగ్గాలు తన చేతిలోకి వచ్చాక సొంత పార్టీ నేతలను సైతం ఏ రోజు పట్టించుకున్న పాపన పోలేదని, తమకు బీఆర్ఎస్ పార్టీలో తగిన గౌరవం లేకపోవడంతో, ఆయనపై అసంతృప్తితో కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పలువురు నేతలు వార్త విలేకరితో పేర్కొన్నారు. ఆ నాయకుడు అనుసరిస్తున్న తీరు పట్ల సొంత మండలంలో రోహిత్ రెడ్డికి ఎదురీత తప్పదని పలువురు చర్చించుకొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులలో రేగుతున్న అసంతృప్తి వల్ల కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అధికారి



చౌదరిగూడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న చంద్రకాంత్ కృష్ణకాంత్ గాంగ్లె

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 20,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను జిల్లా పోలింగ్ పరిశీలకుడు చంద్రకాంత్ కృష్ణకాంత్ గాంగ్లె పరిశీలించారు. మండలంలోని తుమ్మలపల్లి, ఇంద్రానగర్, పెద్ద ఎల్కిచర్ల, చౌదరిగూడ తదితర గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. మండలంలో సమస్యత్మక గ్రామాలను గురించి మండల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపిడిఓ మహెష్‌బాబు, ఎస్ఐ సక్రం, ఎంపిఓ విజకుమార్‌పాల్ తదితురులు ఉన్నారు.

## కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్‌ను గెలిపించండి



మేనిఫెస్టోను వివరిస్తున్న పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్

**ధారూర్ నవంబరు20,ప్రభాతవార్త :**
వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ మండలంలోని అవుసుపల్లి, గట్టెపల్లి, రాంపూర్ తండా ,రాజాపూర్, మోమిన్‌కలాన్, ధారూర్ స్టేషన్ ,మైలారం తండా, రుద్రారం ,కుక్కింద గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపు కోసం ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మోజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య, వైస్ ఎంపిపి విజయ నాయక్, స్థానిక సర్పంచ్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా, అంజయ్య, హఫీజ్, లక్ష్మయ్య, కావాలి అంజయ్య, మహేష్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యకు జననీరాజనం

**-చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ**



అలూరులో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ

**చేవెళ్ళ, నవంబర్ 20, ప్రభాతవార్త**
చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్యకు జననీరాజనం పలుకుతున్నారని, ఏ గ్రామానికి వెళ్లిన బిఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారని చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ అన్నారు. చేవెళ్ల అభ్యర్ది కాలే యాదయ్యను గెలిపించాలని కొరుతూ సోమవారం అలూరు గ్రామంలో ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ మాట్లాడుతూ కాంగ్రెస్ మోస పూరిత మాటలునమ్మకూడదని, ప్రజల సంక్షేమాన్ని కోరుకునే బిఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలన్నారు. అసరా పింఛన్‌లను, రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, స్మశానవాటికల నిర్మాణంతో ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ చేపట్టిన అభివృద్దిని చూసి ఓటు వేయాలన్నారు. బిఆఎర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్యను గెలిపిస్తే మరోసారి అభివృద్ది సాధ్యపడుతుందన్నారు. పేద ప్రజలకు ఎంతో మెలు చేసే తెలంగాణ ప్రభుత్వంను గెలిపించుకునే బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఆర్‌కు స్వల్ప అస్వస్థత




పీవీఆర్‌ను అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తున్న అభిమానులు, కార్యకర్తలు.

**షాద్‌నగర్, నవంబర్ 20, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల భరీలో నిలిచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ అనంతరం తిరుగు ప్రయాణం అనంతరం తన వాహనం ఎక్కబోతుంటే కళ్ళు తిరిగి పడిపోయారు. దీంతో కార్యకర్తలు, అభిమానులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు వెంటనే హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆయన అభిమానులు, కార్యకర్తలు విషయం తెలుసుకొని పట్టణంలోని ఆసుపత్రికి భారీ సంఖ్యలో చేరుకున్నారు. స్వల్ప అస్వస్థతకు గురైనట్లు ఆసుపత్రి వర్గాలు, ముఖ్యఅనుచరులు వివరించారు. షుగర్, దగ్గు ఉండటం, ప్రచారంలో విస్తృతంగా తిరుగుతుండటంతో కళ్లు తిరిగి పడిపోయినట్లున అభిమానులు మీడియాకు తెలిపారు. అభిమానులు, కార్యకర్తలు ఎలాంటి ఆందోళనలు పడొద్దని, పీవీఆర్‌కు ఏమీ కాదని వారు వివరించారు.

## బిజెపిలో చేరిన మేడ్చల్ యువకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీలో యువకులు చేరారు. భారతీయ జనతా యువమోర్చ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు చేరారు. మేడ్చల్ పట్టణానికి చెందిన యువత ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో వారు బిజెపిలో చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరిగల జైకుమార్, రోహిత్, ప్రణయ్ కుమార్, జలల సాయిబాబు, ఓవతరుణ్, పంగరి శివ, ప్రవీణ్ డానియల్, సాయికిండ్లి, సంతోష్, నరేందర్, సాయినితిష్, మహేశ్, రాజేశ్, నిఖిల్, రమేశ్, పవన్, నరేశ్‌రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### -మాజీ వైస్ ఎంపిపి రాంగోపాల్



రుక్మాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**పెద్దేముల్, నవంబరు 20, ప్రభాతవార్త:** తాండూరులో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేస్తామని మాజీ వైస్ యంపిపి రాంగోపాల్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని రుక్మాపూర్‌లో కాంగ్రెస్‌పార్టీ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ యంపిపి రాంగోపాల్, గ్రామ కమిటి అధ్యక్షుడు టి.చంద్రప్ప, యువ నాయకులు సందమొల్ల శ్రీనివాస్, సందమోల్ల సురేందర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ది చెందాయని, సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డికి రుక్మాపూర్‌లో 300 ఓట్ల మెజార్టీ సాధించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్వ శివలీల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ శివరాజ్, వడ్ల రాములు, బి.వెంకటప్ప, మల్కప్ప, సందమోల్ల వెంకటప్ప, ప్రభునాథ్, కుర్వ నర్సిములు, ఎస్.నారాయణ, బి.సత్యనారాయణ, సి.చంద్రప్ప, కుర్వ కిష్టప్ప, నాయబ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### -డీసీసీబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 20, ప్రభాతవార్త:** భాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని డీసీసీబి చైర్మెన్, కాంగ్రెస్‌పార్టీ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం మారెపల్లి మాజీ ఉపసర్పంచ్ బోయిని జెన్నప్ప తల్లి మృతిచెండటంతో సోమవారం డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెన్నప్ప కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ తరపున అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా బుయ్యని మనోహర్‌రెడ్డి, ధారాసింగ్, కొమ్ము గోపాల్‌రెడ్డి, జమాలుద్దిన్, వీరారెడ్డి, బోయిని రాములు తదితరులు సంతాపం తెలిపారు.

## పేద యువతి వివాహానికి పుస్తెలు మెట్టెలు అందజేత



**చౌడాపూర్ నవంబరు20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపాల్ గ్రామం, నిరుపేద కుటుంబానికి చెందిన యువతికి వివాహం జరిగింది. బీద కుటుంబ కావడంతో విషయం తెలుసుకున్న హైదరాబాద్ బోరబండ వాస్తవ్యులు ప్రసన్న శ్రీనివాస్ గౌడ్ దంపతులు ముందుకు వచ్చి జంగయ్య కుటుంబ సభ్యులకు పుస్తెమెట్టలు, చీరతో పాటు కొంత ఆర్థిక సహాయం అందించి, నిరుపేదలకు అండగా తమకు తోచిన విధంగా సహాయం అందిస్తామని, భవిష్యత్తులో కూడా నిరుపేద యువతీ వివాహాలకు అండగా ఉంటామని శ్రీనివాస్ గౌడ్ దంపతులు తెలిపారు. వీరితో పాటు మందిపాల్ యువకులు మహేష్, సుగంశెట్టి, ప్రదీప్, లడ్డు, పవన్, పాల్గొన్నారు.

## మీ కష్ట, సుఖాలలో తోడుండే ప్రసాద్‌కుమార్‌ను గెలిపించండి : అనన్య



రొంపల్లిలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నా ప్రసాద్ కుమార్ కూతురు అన్యన్యా

**బంట్వారం, నవంబరు 20, (ప్రభాతవార్త) :** మనకు మంచి భవుష్యత్తు కావాలంటే...మంచి నాయకుడు కావాలి... ఇందుకు మీ కష్ట సుకాలలో తోడుండే మీ నాయకుడు గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన కూతురు అన్యన్యా కోరారు. సోమవారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో ఆమె కాంగ్రెస్ అభ్యార్థి తరుపున ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ఎంతగానో సేవాచేశారన్నారు. మండలానికి కోట్లాది నిధులు తెచ్చి అనేక లభివృద్ది కార్యాక్రమాలు చేశారని గుర్తు చేశారు. మళ్ళి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూములను గుంజుకోవడం పక్కా అని జోష్యం చెప్పారు. ఇప్పటికైన బీఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపాల్సిన బాద్యత మీపైన ఉందని సూచించారు. త్వరలో జరుగునున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలపి ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్, మండల పార్టీ అద్యక్షుడు పోచారం వెంకటేషం, ప్రదాన కార్యదర్శీ తలారి వెంకటనయ్య, సీనియర్ నాయకులు రాధ కృష్ణగౌడ్, సంగమేశ్వర్, అలంపల్లి శ్రీనివాస్, ప్రభాకర్ యాదవ్, శివకుమార్, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## కీసరలో రేషన్ బియ్యం పట్టివేత

**కీసర, నవంబరు20, ప్రభాతవార్తః** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధి నుండి కీసర మీదుగా భువనగిరి గ్రామానికి టాటా వాహనంలో మాలోతు సురేష్‌ను ముందస్తు సమాచారంతో దాదాపు నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కీసర పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కీసరలో రేషన్ బియ్యం పట్టుకున్న కీసర పోలీసులు

# ప్రశాంతంగా కౌటింగ్ విధులు నిర్వర్తించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఎలాంటి ఒత్తిడికి లో ు కాకుండా ప్రశాంతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు వారి విధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ముఖ్యమైన ఘట్టం కౌంటింగ్ అని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా కౌంటింగ్ వీధులు నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ కొరకు కేటాయించబడిన సిబ్బంది అందరూ పూర్తి అవగాహనతో పాటు సమయస్ఫూర్తి కలిగి ఉండాలని అన్నారు. కౌంటింగ్ లో భాగంగా ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించాలని తెలిపారు. ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రాన్ని పరిగి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపులో భాగంగా సిబ్బంది అందరికీ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. రాండమైజేషన్ తర్వాత కౌంటింగ్ సెంటర్లను కేటాయించడం జరుగుతుందని, కేటాయించిన కౌంటింగ్ సెంటర్ కు సిబ్బంది అందరూ సకాలంలో హాజరుకావాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఒకరోజు ముందుగానే చేరుకోవాలని సూచించారు. ప్రశాంతంగా ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పద్ధతి ప్రకారంగా విధులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, డిపిఓ తరుణ్‌కుమార్, భూగర్భ జల వనరుల శాఖ అధికారిని దీపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కాని వడ్ల కొనుగోలు కేంద్రాలు

### -ధాన్యం రాశుల వద్ద రైతుల పడిగాపులు !



రైసు మిల్లు ముందు ఆరబోసిన వడ్లు

**పెద్దేముల్, నవంబరు 20, ప్రభాతవార్త:** నవంబర్ మాసం పూర్తి కావస్తున్న ఇంతవరకు వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం నవంబర్ మాసం మొదటిలోనే పెద్దేముల్ మండలంలోని గాజీపూర్, మంబాపూర్, జనగాం, మన్‌సాన్‌పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రస్తుతం నవంబర్ మాసం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులపై దృష్టి మరల్చలేదని వాపోతున్నారు. వరి కోతలు ప్రారంభించి సుమారు 15 రోజులు కావస్తున్న ఇంత వరకు ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్తితిలో ఉన్నారు. ధాన్యం రాశులను పొలాల వద్ద, రోడ్లపైన, మిల్లుల వద్ద ఆరబోసుకొని అక్కడే కాపలగా ఉంటున్నారు. అడవి పందుల బెడదతో పాటు చలి తీవ్రతకు రైతులు బిక్కు బిక్కు మంటు రాశుల వద్దె పడిగాపులు కాయవలసివస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇంతకు గుర్తుందా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం

**శంకర్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:** ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే రాష్ట్రంలో, దేశంలో బిజెపి అధికారంలోకి రావాలని మాజీ పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం అన్నారు. సోమవారం మండలంలోని ఎల్వర్తి, పర్వేద, మసానిగూడ, కచ్చిరెడ్డిగూడ, కొజ్జగూడ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చాక పేదల భూములను లాక్కొని తన కొడుకు కెటిఆర్ భూ భాధితులకు తక్కువ మొత్తం డబ్బులను చెల్లించి కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలకు భూములను అమ్ముకున్నాడని, ప్రజలు కెసిఆర్ మాటలను నమ్మకూడదని, సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం జరిగిందని ఆయన మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి ప్రజల కోసం రైతుల సంక్షేమ పథకాలు నేరుగా ఆయా కుటుంబాలకు అందేలా చర్యలు చేపడుతున్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు పోవాలంటే బిజెపి అధికారంలోకి రావాలని అన్నారు. గత 9 ఏండ్లగా కాలె యాదయ్య చేవెళ్ల నియోజకవర్గాన్ని ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, మాజీ ఎంపిపి బీర్ల నరసింహ, పరమేశ్వర్‌రెడ్డి, వార్డు సభ్యులు శివరాజ్, బొడ్డు శ్రీనివాస్, అంజిరెడ్డి, ఐలయ్య, సింహరాజు, నందు, బీర్ల సురేష్, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కంకల్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామంలో వెలసిన ఫ్లెక్సీలు

### -మండల కేంద్రానికి మద్దత్తు ఇచ్చే ఎమ్మెల్యేఅభ్యర్థులే ప్రచారం చేసుకోవాలని డిమాండ్




పూడూరు మండలం కంకల్ గ్రామంలో వెలసిన ఫ్లెక్సీ

**పూడూరు, నవంబర్ 20. ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామంలోని వీధులగుండా ఫ్లెక్సీలు వెలిశాయి. మారుమూల ప్రాంతంగా ఉన్న చుట్టు ప్రక్కల గ్రామాలకు కంకల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గత కొంతకాలంగా ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తూ ఉన్నారు. మండల సాధన సమితీ పేరుతో ఓ కమిటీని కూడా గతంలో ఏర్పాటు చేసుకున్నారు. అట్టి డిమాండ్ నెరవేరక పోవడంతో శాసన సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జై భారత్, జై కంకల్ నూతన మండల కేంద్రం. తెలంగాణ అన్నిపార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులకు విన్నపం. కంకల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి. ఇదే మా మొదటి డిమాండ్. దీనికి కట్టుబడి ఉంటేనే మాగ్రామానికి వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించండి. జైకంకల్ నూతన మండల కేంద్రం జైజై కంకల్ నూతన మండల కేంద్రం. కంకల్ గ్రామప్రజలు అండ్ మద్దత్తుదారులు అని పేర్కొంటూ గ్రామంలో ఫ్లెక్సీలు వెలసినట్లు పలువురు గ్రామస్తులు వివరించారు. అయితే ఇట్టి ఫ్లెక్సీల్లో పేర్కొన్న డిమాండ్ అన్ని పార్టీల అభ్యర్థులకు వర్థించేవిధంగా ఉండగా, కొందరు వ్యక్తులు మాత్రమే పనిగట్టుకొని ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు పలువురు గ్రామస్తులు తెలిపారు. ఏదిఏమైనా గ్రామంలోని ప్రధాన వీధుల్లో వెలసినఫ్లెక్సీలవల్ల కంకల్ నూతన మండల కేంద్రం ఏర్పాటు డిమాండ్ శాసనసభ ఎన్నికలవేళ తిరిగి తెరమీదికొచ్చినట్లు అయ్యింది.

## ఎలక్షన్‌ల రచ్చబండ సుద్దులు

### -ఏమంటున్నరే..మన కులపోళ్ళు

**కొడంగల్ నవంబర్ 20ప్రభాతవార్త** ఓ రామన్నా ఏడికోతున్నవే..శాన దినాలేయే మాట్లాడకా..అంటూ రచ్చబండ మీద కూర్చున్న సోమన్న అటువైపుగా వెళ్తున్న రామన్న అన్నాడు. ఆ యాడికి లేదే..అంటూనేగా వరి పొలంలా నీళ్ళు పారినవో లేదో సూడనికే బోతున్నా అంటాడు. ఆ దా పోదువుగాని శాన దినాలాయే మనం మాట్లాడకా అంటూ సుట్ట ముట్టిస్తు ఇద్దరు ముచ్చట్లు మొదలు పెట్టారు. ఏమంటున్నరే మన కులపోళ్ళందరూ ఎలక్షన్‌లు దగ్గరకొచ్చేగా పార్టోళ్ళు దినాం వస్తున్నారు. అవి చేస్తం ఇవి చేస్తమంటూ ఏవేవో చెబుతుండ్రు..ఇంకో పార్టీ వోళ్ళు వచ్చి ఏవేవో చెబుతుండ్రు ఏం చెప్పాలెనో నాకైతే సమజికి వస్తలేదు. ఎందుకే అంటూ సోమన్న దా అంటూ ఇద్దరు సుట్ట ముట్టించారు. ఒక పార్టీ వాళ్ళేమో అది చేసినం ఇది చేసినం అంటుండ్రు. మళ్ళ మేము గెలిస్తే ఇది చేస్తం అది చేస్తం అంటుండ్రు. ఇంకో పార్టీ వాళ్ళేమో వాళ్లు ఏం చెయ్యరు. అంతా మందిని మోసం చేసేందుకే చెబుతుండ్రు. మేము అధికారంలోకి వస్తే అన్ని చేస్తం మమ్మల్ని నమ్ముండ్రి అంటుండ్రు. నాకైతే ఏం తోస్త లేదు అంటూ రామన్న చెబుతాడు. ఎవ్వరు చెప్పినా మనం వినాలే మనకు ఏది మంచిది అనిపిస్తే వారికే జైకొట్టాలే అంటూ చానా సేపాయో పొలంకు నీళ్ళ పారుతున్నాయో లేదో సూసత్త అంటూ మెల్లగా అక్కడి నుంచి జారుకున్నాడు సోమన్న. ఇది గ్రామాల్లో ఎలక్షన్‌ల రచ్చబండ సుద్దులు.

## ప్రజల కోసమే పని చేసే ఆనంద్‌ను మరోసారి గెలిపించండి

### -బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుందరి అనిల్



జిన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి సంక్షేమ వథకాలను వివరిస్తున్న సుందరి అనిల్

**కోట్‌పల్లి, నవంబరు 20, ప్రభాతవార్త;** వికారాబాద్ నియోజక వర్గంలో ప్రజల అందుబాటులో ఉండే ప్రజల కోసమే ఆహర్నిశలు పనిచేసే వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు అనంద్‌ను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. సోమవారం కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ బందయ్య, ఉప సర్పంచు మైబల్లీ ,యూత్ అధ్యక్షులు బోయిని విరేశం, సోషల్‌మీడియా అధ్యక్షులు రమేష్, రైతుబంధు అధ్యక్షులు గోపాల్, ఎర్రోళ్ల నర్సిములు, నర్సపూరం పురుషోత్తం, పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కుటుంబ పార్టీలను తరిమికొట్టాలి



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల

**షాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త :** కుటుంబ పార్టీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని కక్కులూర్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర భ్ంగా ఆమె మాట్లాడుతూ....డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని అందుకే బీజేపీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత వ్ం 70ఏళ్ల పాలనలో పేదల బ్రతుకులు ఏమి మార్చలేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, సత్యం, మల్లిఖార్జున్, శ్రీశైలం, గోపాల్, నారాయణ, మహేష్, రవిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కీసర, నవంబరు20, ప్రభాతవార్తః** అతి వేగంగా వచ్చి కల్వర్టును ఢీ కొట్టగా ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌కి చెందిన నరేందర్ (29) మేడ్చల్ నుండి కీసరకు బైక్‌పై వస్తుండగా యాద్గార్‌పల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద ఉన్న కల్వర్టును అతి వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కీసరకు వస్తుండగా తెల్లవారు ఝామున జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కీసర పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్పును గమనించి ఓటు వేయండి : ఎమ్మెల్యే ఆనంద్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి నవంబర్ 20 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు గత పది సంవత్సరాల క్రితం ప్రజల జీవన విధానం ఎలా ఉండేదని మంచినీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు ఉండేవి ప్రస్తుతం ఉలా ఉన్నాయని వాటిపై చర్చ జరుగాలని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం మండలంలోని కొంశట్టిపల్లి, పట్లూర్ ఘనాపూర్ గ్రామాల్లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. నాయకుల మార్పు ముఖ్యం కాదని ప్రజలే నాయకులని ప్రజలు లేనిది నాయకుడు లేడని ప్రజల ఓటే అన్ని మార్పులకు కారణమవుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అధికార దాహంతో కల్లీ, బొల్లీ మాటలు చెప్పే కాంగ్రేస్ పార్టీ నమ్మరాని అన్నారు. మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రాం అభివృద్ధితో పాటు ప్రజలకు మరిన్నీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈసమావేశంలో జడ్పిటీసి మధుకర్, ఎంపీటీసి, బట్టు లలితరమేష్, మొహన్‌రెడ్డి, పార్టీ అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి , ప్రభాకర్‌గుప్త, రైతు బందు మండల అద్యక్షులు నాయబ్‌గౌడ్ పట్లూర్ సర్పంచ్ ఇందిరఅశోక్ మదు ,రాచన్న, గఫర్, గౌసోదీ న్ పలువురు సర్పంచ్‌లు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నానాయకులు ,సర్పంచ్‌లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎన్నికల సమయంలో ఓటర్లు సి విజిల్ యాప్‌ను ఉపయోగించాలి : ఆర్ఐ రవిచారి



ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తున్న ఆర్ఐ రవిచారి.

**బొంరాస్‌పేట్, నవంబర్20, ప్రభాతవార్త ః** ఎన్నికలలో ఉల్లంఘనలు జరిగితే ఓటర్లు సి విజిల్ యాప్‌ను ఉపయోగించాలని రెవెన్యూ ఆర్ఐ రవిచారి సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘన, వ్యయ ఉల్లంఘనలు జరిగితే ఓటర్లు సి విజిల్ యాప్ ద్వార ఫిర్యాదు చేయాలన్నారు. మండల పరిధిలోని బొంరాస్‌పేట్, మదన్ పల్లి, బురాన్‌పూర్, మెట్లకుంట, కాకర్లగండితాండ, తదితర గ్రామాలలో ఓటర్లకు స్లిప్‌ల పంపిణితోపాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఓటర్లుఅప్రమత్తంగా ఉండాలని అయన సూచించారు. డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు గురికావొద్దని ఎవరైన ప్రలోభాలకు గురిచేస్తే సి విజిల్ ద్వార ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిద్దు, ఓటర్లు పాల్గోన్నారు.

## సమస్యాత్మక గ్రామాలను పరిశీలించిన కేంద్ర ఎన్నికల పరిశీలకులు



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కేంద్ర ఎన్నికల పరిశీలకులు, తదితరులు.

**కొందుర్గు, నవంబర్ 20, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలను సాధారణ కేంద్ర ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ కృష్ణారావు పరిశీలించారు. సోమవారం నాడు స్థానిక తహసీల్దార్ కె.రమేష్‌కుమార్‌తో కలిసి మండల పరిధిలోని ముట్పూరు, రేగడి చిల్కమర్రి, మహాదేవ్‌పూర్, కొందుర్గు, తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను పరిశీలించి, ఎన్నికల కోసం చేసిన ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కొందుర్గులో ఏర్పాటు చేసిన ఇంటి వద్దనే ఓటు హక్కు అవగాహన శిబిరాన్ని సందర్శించారు. సిబ్బంది ఇస్తున్న శిక్షణను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ లాలయ్య, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ శివకుమార్, ఎస్సై జె.కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎంపి రంజీత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరికలు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన 20 మంది బంట్వారం గ్రామస్తులు

**బంట్వారం, నవంబరు 20, (ప్రభాతవార్త) :** బంట్వారం మండల కేంద్రంలో పలువురు గ్రామస్తులు చెవేళ్ళ ఎంపీ జి రంజీత్‌రెడ్డీ సమక్షంలో, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ మల్లేషం ఆద్వర్యంలో సుమారు 20 మంది సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రాష్ట్రంలో మరో మారు కేసీఆర్ ప్రభుత్వాన్ని చూడాలని ప్రజలు స్వచ్చందంగా పార్టీలోకి వస్తున్నారని, దీంతో పక్కాగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

### -ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్, నవంబర్ 20 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని చేవెళ్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. గడప గడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళారం, సురంగల్, కనకమామిడి, వెంకటాపూర్ గ్రామాలలో ఆయన సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రంగా మరింత అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు. మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రజలందరు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. రైతు బీమా, రైతు బందు, దళిత బందు, బిసి బందు, వద్దులకు, వికలాంగులకు పింఛన్లు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. మరోసారి అవకాశం కల్పించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.



గడప గడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య